క్లుప్తంగా

ఎస్సైని కలిసిన ఆటో యూనియన్ సభ్యులు



కమలాపూర్ : మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సీమా ఫర్హీన్‌ను జై హనుమాన్ ఆటో యూనియన్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. యూనియన్ అధ్యక్షుడు కిన్నెర వేణు, ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు పాడెటి సర్వేశ్వర్, రాజు, సహాయకార్యదర్శి తిరుపతి, కోశాధికారి రాజేందర్, సభ్యులు బాబు, నవీన్, రమేష్, రాజు పాల్గొన్నారు.

పరామర్శ

ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన సంగనేని పవన్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్, నాయకులు భగవాన్‌రెడ్డి, వడ్డేపల్లి నర్సయ్య, నత్తి కరుణాకర్, శ్రీనివాస్, పాండవుల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

చాంబర్ ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆహ్వానం

వరంగల్ : వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించే కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు ఆహ్వాన లేఖలను అందించి ఆహ్వానించారు. మంగళవారం మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రమేష్‌లను హన్మకొండలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి సీఎం కేసీఆర్‌తో పాటు ఇతర మంత్రులను ఈ వేడుకలకు ఆహ్వానించేందుకు సహాయ సహకారాలు అందించాలని ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేద ప్రకాశ్, శ్రీనివాస్, సంపత్, వీరారావు, రాజేష్‌కరాణీ, సురేందర్, మధుకర్, సత్యనారాయణ తదితరులు కోరారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కాజీపేట : పట్టణంలోని స్వయంభూ శ్రీశ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో మంగళవారం గణపతి దీక్షల వాల్‌పోస్టర్లను మంగళవారం కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అయినవోలు రాధాకృష్ణశర్మ, ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

కాజీపేట: నగరంలోని 63వ డివిజన్ దక్షిణముఖ అభయాంజనేయస్వామి ఆలయంలో లక్ష మల్లెలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం రెండో మంగళవారం, ఆంజనేయుడికి ప్రీతికరమైన రోజుకావడంతో పాటు భక్తులు సమర్పించిన మల్లెలతో ఘనంగా అలంకరణ చేశారు. ఈనేపథ్యంలో ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాసశర్మ స్వామివారికి సహస్రధారలతో అభిషేకాలు, అర్చనలు చేయించారు.

దాతలు ముందుకు రావాలి

హన్మకొండ చౌరస్తా: ప్రసూతి సమయంలో గర్భిణీలకు రక్తం అందక చాలా మంది ఇబ్బంది పడుతుంటారని ఈ సమయంలో రక్తదానం చేయడానికి దాతలు ముందుకు రావాలని హనుమకొండ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం స్వేరోస్ ఆధ్వర్యంలో జీఎంహెచ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ డాక్టర్ మంజుల, స్వేరోస్ బాధ్యులు కిషన్, రాజేంద్రప్రసాద్, మనోజ్, సాయికుమార్, కిరణ్, నరసింహ, ప్రమోద్, అశోక రాంచరణ్, రఘుపతి, అరవింద్ పాల్గొన్నారు

సార్నికను అభినందించిన కలెక్టర్

హన్మకొండ అర్బన్ : ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించుకున్న నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న వి.సార్నికను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. 118 రసాయన మూలకాలు (నేమ్ ఆఫ్ ది ఎలిమెంట్స్)ను 2.30 నిమిషాల్లో చెప్పడంతో సార్నిక ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించుకుంది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మల్లెపాటి శ్రీధర్‌రావు, శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్‌ఐ రామ్‌కీ, జెడ్‌ఏసీ మహేష్, ప్రిన్సిపాల్ వినయ్‌రెడ్డి, డీన్ ప్రవీణ్, ఏఓ రాకేష్, ఉపాధ్యాయులు ప్రణీత, రజితలు పాల్గొన్నారు.

కాలభైరవుడికి ప్రత్యేక పూజలు

కాశిబుగ్గ : కాశీవిశ్వేశ్వరాలయంలోని కాలభైరవుడికి మంగళవారం అష్టమిని పురస్కరించుకుని సాయంత్రం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్పూర తైలచూర్ణంతో అభిషేకం చేయించి గారెలతో మాల వేసి కొబ్బరి, బెల్లం నైవేద్యంగా సర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ పూజారులు, భక్తులు, తదితరులు ఉన్నారు.

దంచికొట్టిన వర్షం.. నిండిన చెరువులు

పరకాల : దుకాణాల్లోకి చేరిన వరద నీరు



పరకాల : జలమయమైన రోడ్డు



నడికూడ : పొంగుతున్న కంఠాత్మకూర్ వాగు



ఎల్కతుర్తి : ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు





శాయంపేట : చెరువును తలపిస్తున్న పంట పొలాలు



దామెర: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కూలిన ఇల్లు



ఐనవోలు : గర్మిళ్లపల్లి, కూనూరు మధ్య తెగిన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



ధర్మసాగర్ : కూలిన మందిరం ప్రహరీ గోడ



ఎల్కతుర్తి: కేజీబీవీలో భారీగా చేరిన వరద

జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల నుంచి వర్షాలు దంచికొడుతున్నాయి. సోమవారం సాయంత్రం నుంచి మొదలైన వాన గెరువివ్వకుండా కురుస్తోంది. దీంతో పరకాలలో పట్టణంలోని ప్రధాన రహదారిపై వరద నీరు నిలిచింది. పరకాల- భూపాలపల్లికి వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శాయంపేట వద్ద గల చలివాగు ఉధృతంగా ప్రవహించడంతో మత్తడి పోసింది. ఐనవోలు మండలం గర్మిళ్లపల్లిలో రాయిని చెరువు మత్తడి పడటంతో రోడ్డు కొట్టుకుపోయింది. నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు కంకర వరదకు కొట్టుకుపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య రోడ్లను పరిశీలించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే కొన్ని చోట్లు ఇంటి గోడలు, ప్రహరీ గోడలు నేలమట్టమయ్యాయి. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహాయ చర్యలు ముమ్మరం చేశారు. వర్షం కారణంగా చెరువుల్లోకి నీరు రావడంతో జలకళ సంతరించుకున్నాయి. పంటకు సరిపడా నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



దామెర : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



నడికూడలో..

దామెర: రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించిన సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఇజ్జగిరి సతీష్, వీఆర్‌ఏలు జ్యోతి, నాగరాజు, జయమ్మ, వర్కోటి బాబు, గోల్కొండ రాజయ్య, వరమ్మ, పాండవుల కొమురయ్య తదితరులు ఉన్నారు.

నడికూడ: ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో మండల వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కేసీఆర్ సాయాన్ని మరువలేమని కొనియారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, శ్రీను, వనిత, వేణు, రమేష్, మణిమ్మ, సుహాసిని, అనూష, కొమురయ్య, ఐలయ్య, సమ్మయ్య, ముత్తయ్య, లక్ష్మి,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంతో తొలగిన కష్టాలు



అలుగుపోస్తున్న బ్రిడ్జిని చూస్తున్న స్థానికులు

శాయంపేట : మండలంలోని కొప్పుల, జోగంపల్లి గ్రామాల మధ్య గల చలివాగుపై రూ. 7 కోట్లతో నిర్మించిన హైలెవల్ బ్రిడ్జి ప్రారంభించడంతో మండల ప్రజల ఇబ్బందులు తొలిగిపోయాయి. గతంలో లోలెవల్ బ్రిడ్జితో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో చలివాగు ప్రాజెక్టు అలుగు పోస్తే బ్రిడ్జిపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించి రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. దీంతో కొప్పుల గ్రామస్తులు పరకాల మీదుగా మండల కేంద్రానికి చేరుకునేవారు. ఈ సమస్యను కొప్పుల గ్రామస్తులు అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం కేసీఆర్‌తో మాట్లాడిన సిరికొండ ప్రత్యేక ఫండ్ నుంచి రూ. 7 కోట్ల నిధులు మంజూరు చేశారు. కాగా ప్రస్తుతం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హయంలో చలివాగు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఎట్టకేలకు పూర్తియింది. దీంతో ఈ నెల 9వ తేదీన ఎమ్మెల్యే గండ్రతో పాటు వరంగల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభిచారు. బ్రిడ్జి నిర్మాణంతో తమ కష్టాలు తొలిగిపోయాని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



నిందితుని అరెస్టు చూపుతున్న ఇన్స్‌స్పెక్టర్

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్‌లో నిషేధిత గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 2. 235 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు ఇన్స్‌స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం వివరాలు వెల్లడించారు. మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన ఎండీ గౌస్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గత కొద్ది రోజులుగా గంజాయి సేవించే అలవాటు ఉన్న వ్యక్తులకు గంజాయి విక్రయించినట్లు తెలిపారు. ఈ మేరకు 20 రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి నుంచి సుమారు 2.5 కేజీల గంజాయిని రూ.30 వేలకు కొనుగోలు చేసి అవసరమైన వ్యక్తులకు విక్రియంచినట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. ఎప్పటిలాగానే మంగళవారం ఉప్పల్ రైల్వేస్టేషన్ ఆవరణకు వెళ్లి గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై సీమాఫర్హీన్, సిబ్బందికి చిక్కినట్లు పేర్కొన్నారు. దీంతో గౌస్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించినట్లు చెప్పారు. నిందితుని నుంచి సుమారు రూ.25, 200 విలువగల గంజాయి, మొబైల్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఎస్సై సీమాఫర్హీన్, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

రోడ్డు గండిని వెంటనే పూడ్చాలి



గండిపడి కోతకు గురైన ఎస్సారెస్పీ రోడ్డు

శాయంపేట : మండల కేంద్రంలోని మచ్చర్లయ్యగుట్ట సమీపంలో గల ఎస్సారెస్పీ కాల్వ ప్రక్కన రోడ్డుకు గండి పడింది. గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు కాల్వలోకి వరద నీరు భారీగా చేరడంతో కాల్వ పక్కన రోడ్డుకు గండి పడి కోతకు గురైంది. ఎస్సారెస్పీ కాల్వ పక్కన మిషన్‌భగీరథ పైపులైన్ పనులు చలివాగు ప్రాజెక్టు నుంచి కాకతీయ టెక్స్‌టైల్ పార్కు వరకు చేపట్టడంతో వర్షాలకు గండిపడి రోడ్డు కోతకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గండి పడిన విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు మారెపల్లి సుధాకర్ పరిశీలించారు. వెంటనే గండిని పూడ్చాలని అధికారులను కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

ధర్మసాగర్: మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ మంగళవారం ప్రకటనలో కోరారు. మరో రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని సూచించారు.

ఒంటికాలుపై నిరసన



కమలాపూర్ : గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల జేఏసీ అధ్యక్షుడు అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపడుతున్న సమ్మె మంగళవారంతో 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు ఒంటి కాలుపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు, ప్రమాద బీమా వర్తింపు, జీవో 51 సవరణ, మల్టీపర్పస్ విధానం రద్దుతో పాటు పలు డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల శాఖ ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి రాజయ్య, సలహాదారుడు స్వామి, నాయకులు భాస్కర్, అరుణ, ఎల్లస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

వరంగల్ క్రైం: పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి చేసి పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి తెలిపారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్జీఓస్ కాలనీలో ఎస్‌డీ.అంకూస్ ఇంట్లో పేకాట ఆడుతున్నట్టు వచ్చిన పక్కా సమాచారంతో అక్కడకు వెళ్లి తనిఖీ చేయగా ఏడుగురు పట్టుబడినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.2,67,600 నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులు విజయపాల్‌కాలనీకి చెందిన ఎస్‌డీ అంకూస్, ఇందిరమ్మ కాలనీకి చెందిన గుర్రం సారయ్య, వాజ్‌పేయ్ కాలనీకి చెందిన పాలపర్తి బాబు, స్నేహనగర్‌కు చెందిన చాపల వేణు, ముల్కనూర్‌కు చెందిన చింటారి సాంబయ్య, హన్మకొండకు చెందిన గుగులోతు రాజేంద్రప్రసాద్, జులైవాడకు చెందిన తుమ్మల ఆనంద్‌రెడ్డిలను సుబేదారి పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు

చెరువు పరిశీలించిన ఏఈ

నడికూడ: మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పలు చెరువులు, కుంటలు, మత్తడి పోస్తున్నాయి. మండల కేంద్రంలోని పలు చెరువులను మంగళవారం ఇరిగేషన్ ఏఈ హారిక పరిశీలించారు. సర్పంచ్ ఊర రవీందర్ రావు, వార్డ్ సభ్యుడు పిడుగు రమేష్ తదితరులు ఉన్నారు.

కేబినెట్ హోదా కల్పించాలి

కమలాపూర్ : బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు కేంద్ర ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకం శ్రీనివాస్ కోరారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సంజయ్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవీ నుంచి తప్పిచడం భాధాకరమన్నారు. ఇప్పటికైనా బీజేపీ అధిష్టానం బండి సంజయ్‌కి కేబినెట్ హోదా కల్పించాలని కోరారు.

ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

ఐనవోలు: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన పాఠశాలల పనివేళల మార్పు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మండల శాఖ నాయకులు మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎలాంటి అధ్యాయనం లేకుండా అశాస్త్రీయంగా నిర్ణయాలు తీసుకోవడం సరియైనది కాదని తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ మల్లిక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చుంచుకాల లింగారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌లు ఉన్నారు.

రోడ్డును పరిశీలించిన అధికారులు



రైతులతో మాట్లాడుతున్న డీఈ గణేష్

శాయంపేట : మండలంలోని జోగంపల్లి, శాయంపేట గ్రామాల మధ్య ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డును మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారు. క్వాలిటీ కంట్రోల్ ఆర్‌అండ్‌బీ డీఈ గణేష్, ఏఈలు రోడ్డు నాణ్యతను పరిశీలించారు. మైలారం, జోగంపల్లి గ్రామాల మధ్య కల్వర్టు నిర్మాణం వద్ద తనిఖీలు చేసి కల్వర్టు పొడుగు తగ్గించారని, నిర్మాణంలో ఇనుప రాడ్లు లేకుండా నిర్మాణం చేశారని, నాణ్యత లోపంతో నిర్మాణం చేపట్టారని గ్రామస్తులు డీఈ దృష్టికి తీసుకెళ్లారు. భారీ వరద నీరు వస్తే కల్వర్టుకు ప్రమాదం ఉంటుందని మైలారం గ్రామ రైతులు మస్కే లక్ష్మణ్, భాస్కర్‌లు డీఈ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

పెద్దకోడెపాకలో పారిశుద్ధ్య పనులు



పారిశుద్ధ్య పనులు చేస్తున్న సిబ్బంది

శాయంపేట : ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నీరు నిల్వడంతో మంగళవారం సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి మల్టీపర్పస్ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేశారు. గ్రామస్తులు తమ ఇళ్ల ముందు వరద నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నీరు నిలిస్తే దోమలు వ్యాప్తి చెంది జ్వరం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలోని కుడి చెరువులో వరత ఉధృతికి కట్ట చివరి వరకు నీరు చేరడంతో తూము ద్వారా నీటిని విడుదల చేశారు. కట్ట తెగిపోకుండా ముందు జాగ్రత్తగా రైతులతో ఇసుక బస్తాలను సిద్ధం చేసి ఉంచారు. వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలతో అధికారులు

దామెర: మహిళల ఆర్థికాభివృద్ధి సాధనే లక్ష్యంగా జనశిక్షణ సంస్థాన్ పనిచేస్తుందని డైరెక్టర్ ఖాజామసియోద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బ్యూటీషియన్, ఫుడ్ ప్రాసెసింగ్‌లపై మహిళలకు ఇస్తున్న శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ సమావేశంలో శిక్షణ పొందిన మహిళలు తమ అభిప్రాయాలను, అనుభవాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. స్వయం ఉపాధిని సృష్టించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. కుటుంబ బాధ్యతల్లో మహిళల పాత్ర కీలకమని, వారు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే కుటుంబ మరింత బలపడుతుందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో విజయం సాధించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులు రాజు, సుర్జిత్, తిరుపతి, రిసోర్స్ పర్సన్స్ దామెరుప్పుల సంధ్య, సువత, మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

దామెర: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం (టీపీయూఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ రియాజుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రులకు, ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే త్వరలోనే మండల, జిల్లా స్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని వీరస్వామి, మంజుల, కవిత, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు రెయిన్‌కోట్స్ పంపిణీ



సిబ్బందికి రెయిన్‌కోట్స్ అందిస్తున్న ఏసీపీ

వరంగల్: వర్షాభావ పరిస్థితుల్లో ట్రాఫిక్ పోలీసులు డ్యూటీపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారికి రెయిన్‌కోట్స్ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నుంచి అందించడం అభినందనీయమని ట్రాఫిక్ ఏసీపీ ఎ.మధుసూదన్ అన్నారు. మంగళవారం వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఏసీపీ మధుసూదన్, ఇన్స్‌పెక్టర్ బాబూలాల్, ఎస్సై రణధీర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఐ పూర్ణచందర్‌ల సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రెయిన్‌కోట్స్‌ను అందజేసి ఉదారతను చాటిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలో పోలీస్‌ల సేవలను గుర్తించినవరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సేవలు గొప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్, రాజేశ్వరరా వు, రమేష్, చింతలపల్లి వీరారావు, వేణుగోపాల్, రాజేష్ కరాణి, మధుకర్, సత్యనారాయణ, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిలువెత్తు నిర్లక్ష్యం.. పొంచిఉన్న ప్రమాదం



ఎల్కతుర్తి: మండల కేంద్రంలోని రెండో వార్డు సమీపంలో గల ప్రభుత్వ పాఠశాల గేట్ ఎదురుగా ఉన్న విద్యుత్ పోలు, సపోర్ట్ వైర్‌కు తీగజాతి చెట్టు చుట్టుకొని ప్రమాదాన్ని తలపిస్తుంది. వర్షాలు కురుస్తుండడంతో ఇళ్లలోని ఎలక్ట్రికల్ వస్తువులకు ఎర్త్ వస్తుందని విద్యుత్ పోల్‌కు సమీపంలో ఉన్న కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కరెంట్ బిల్లుల సేకరణకు వచ్చే విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పాఠశాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉందని అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ఏటీఎంను పరిశీలించిన పోలీసులు



ఆత్మకూరు : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల ఇండియా వన్ ఏటీఎంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు యత్నించిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం ఏటీఎంను క్రైమ్ డీసీపీ మురళీధర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ పరిశీలించారు. సీఐ రవిరాజును సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే చోరికి యత్నించిన వారిని పట్టుకుంటామని వెల్లడించారు.